కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 07, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## ప్రైవేట్ ఆస్పత్రిలో జర్నలిస్టులకు

# రాయితీ కల్పించండి

- ఐఎంఏకి టి.యు.డబ్ల్యు.జె (ఐజేయు) విజ్ఞప్తి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలో పనిచేసే ప్రింటు మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల కుటుంబ సభ్యులకు ఖమ్మం నగరంలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులలో ఫీజు రాయితీ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) అధ్యక్షులు డాక్టర్ బాగం కిషన్‌రావుకి టి.యు.డబ్ల్యూ.జే (ఐ.జె.యు) ఖమ్మం జిల్లా కమిటీ గురువారం వినతిపత్రం సమర్పించింది. సమాజ హితం కోసం పత్రిక రంగాన్ని ఎంచుకొని గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తున్న జర్నలిస్టులు అరకొర వేతనాలతో ఇబ్బందులు గురవుతున్నారని, మరి కొంతమంది వేతనాలు లేకుండానే సమాజ సేవకు అంకితభావంతో కృషి చేస్తున్నారని, ఇలాంటి వారికి అనుకోని పరిస్థితులలో జర్నలిస్టు గాని అతని కుటుంబ సభ్యులు గానీ అనారోగ్యానికి గురైన సమయంలో వేలాది ,లక్షలాది రూపాయలు వెచ్చించడం తలకు మించిన భారం అవుతుందని, జర్నలిస్టులు అందరికీ ప్రభుత్వం అందజేసిన హెల్త్ కార్డు కూడా చాలా ఆసుపత్రిలో పనిచేయడం లేదని, ఈ నేపథ్యంలో ఖమ్మం నగరంలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రిలలో జర్నలిస్టు గాని అతని కుటుంబ సభ్యులు గానీ అనారోగ్య కారణాలు, ఇతర కారణాలతో హాజరైనప్పుడు గానీ లేదా ఆసుపత్రిలో చేరినప్పుడు గాని ఆయా ఆసుపత్రుల్లో లభించే అన్ని రకాల వైద్య సేవల్లో 50శాతం రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అన్ని ప్రైవేట్ చిన్న, పెద్ద ఆసుపత్రిలో జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు కన్సల్టెంట్ ఫీజు ఉచితంగా అందించాలని, బయో కెమిస్ట్రీ ల్యాబ్ ,స్కానింగ్, అల్ట్రాసౌండ్ ,తదితర విభాగాల్లో 50 శాతం రాయితీ సౌకర్యం ఇప్పించే విధంగా ఐ.ఎం.ఏ చొరవ తీసుకొని ఖమ్మం నగరంలోని అన్ని ప్రైవేట్ హాస్పిటల్ యజమానులను, డాక్టర్లను ఒప్పించాలని టి యు డబ్ల్యూ జే ఐజేయు జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. దీనికి స్పందించిన ఖమ్మం ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ బాగం కిషన్ రావు మాట్లాడుతూ ఈ అంశాన్ని ఐఎంఏ జనరల్ బాడీ సమావేశంలో ఎజెండాగా చేర్చి జర్నలిస్టులకు సహకరించే విధంగా సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ( టి. యు డబ్ల్యూ.జే -ఐజెయు)ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యెగినాటి మాధవరావు ,నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం , నగర నాయకులు కళ్యాణ్, మేడి రమేష్ , ఫోటో జర్నలిస్ట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## పోడు పట్టాలతో

# ప్రభుత్వ ఫలాలు

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- రఘునాథపాలెం మండల పోడు రైతులకు పట్టాల పంపిణీ

2 లో

## డెంగ్యూ నివారణ, ముందస్తు చర్యలపై

# అదనపు కలెక్టర్ సమీక్ష





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

డెంగ్యూ వ్యాధి నివారణ ముందస్తు చర్యలపై గురువారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, విద్యాశాఖ, మునిసిపల్, రెవెన్యూ, పంచాయితీరాజ్, ఐ.సి.డి.ఎస్, డి.ఆర్.డి.ఏ. తదితర లైన్ శాఖలు డెంగ్యూ నియంత్రణకై సమన్వయంతో పనిచేయాలన్నారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియ, మెదడు వాపు, చికున్ గున్యా , డెంగ్యూ , బోదకాలు మొదలైన వ్యాధులు వ్యాపిస్తున్న ప్రధానంగా డెంగ్యూ వ్యాధి నిర్మూలన మన అందరి బాధ్యతని, డెంగ్యూ వ్యాధి నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆమె అన్నారు. వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధుల పట్ల, డెంగ్యూ వ్యాధి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకొని నివారణ చర్యలు చేపట్టాలన్నారు. గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో పాటు ఐ.కే.పి సిబ్బంది, అంగన్ వాడి టీచర్ ప్రతిచోట కనిపించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో మెప్మా సిబ్బంది ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. మిగతా 2లో..



## అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ

# శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో రూ.1.50 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు గురువారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంఖుస్థాపనలు, ప్రారంబోత్సంచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మిగతా 2లో..

### జిపి కార్మికులకు ఇచ్చిన హామీ ఏమైంది..

# కనీస వేతనం అమలు చేయాలి

### సిఐటియు జిల్లా నాయకులు ఎర్రా శ్రీకాంత్



**చింతకాని, కెరటం న్యూస్**

గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీ ఏమైందని, రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి కృషి చేసి సహకరించి, సిబ్బంది న్యాయమైన డిమాండ్ లను నేరవేర్చే విధంగా ముఖ్యమంత్రి చోరవ చూపాలని సిఐటియు జిల్లా నాయకులు ఎర్రా శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం న్యాయమైన డిమాండ్ ల సాధనకై గ్రామ పంచాయతీ సిబ్బంది చింతకాని మండల కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రేజరీల ద్వారా వేతనాలు 12 పి.ఆర్.సి.లో నిర్ణయించిన కమినిషన్ చేసి రూ. 19, వేతనంగా చెల్లించాలని, ఆ లోపు జీవో నెం.60 ప్రకారం స్వీపర్లకు 15,500 ఆపరేటర్లు, ఎలక్ట్రిషియన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ. 19,500లు నిర్ణయించా లన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలని,జీవో నెం.310 సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరీలన్నింటినీ యధావిధిగా కొనసాగించే విధంగా చూడాలని అయన సూచించారు.విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మృతి చెందిన సిబ్బంది కుటుంబానికి రూ. 10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే ఇవ్వాలని, పోస్టాఫీస్ బీమా పథకం ద్వారా చెల్లించాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సహజ మరణానికి ఇన్సూరెన్స్ పథకాన్ని రూ.5 లక్షలకు పెంచాలన్నారు. పంచాయితీలలో ఆదాయమున్న చోట వేతనాల పెంపుకు అనుమతినివ్వాలని, వేతనాలు పెంచాలని, 2011 జనాభా ప్రకారం కాకుండా ప్రాతిపదికన కార్మికుల్ని తీసుకోవాలని, ప్రస్తుతం పనిచేస్తున్న వారందరికీ పి.ఎఫ్.ఈ.ఎస్.ఐ ప్రమాద బీమా, గ్రాట్యూటీ, గుర్తింపు కార్డులు, ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని,8 గంటల పని దినాన్ని అమలు చేయాలని, వారాంతపు సెలవులు, పండుగ సెలవులు, జాతీయ ఆర్జిత సెలవు దినాలను అమలుచేయాలని, తెలిపారు.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలు అమలు చేయాలని, వయస్సు మీరిందనే సాకుతో కార్మికులను మార్చితే ఆ కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలని,రిటైర్మెంట్ బెనిఫిటీగా రూ.5 లక్షలు ఇవ్వాలని, సంవత్సరానికి మూడు జతల యూనిఫామ్, సరిపడా చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలని, వాటిని నగదు రూపంలో అలవెన్స్ గా చెల్లించాలని పేర్కొన్నారు. కార్మికులపై వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలని,పై డిమాండ్ల పరిష్కారం కోసం జెఏసి ప్రతినిధులతో వెంటనే జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించి తోడ్పాటు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మడిపల్లి గోపాలరావు,దొంగల తిరుపతిరావు,మండల కన్వినర్ గడ్డం రమణారావు,నాయకులు నన్నక కృష్ణమూర్తి,ఐఎఫ్.టియూ నాయకులు జి రామయ్య పంచాయతీ కార్మికులు వీరభద్రం ,అప్పారావు ,రామారావు,పద్మ తదితరులు పాల్గొన్నారు.



### ఖమ్మం నేత్రనిధికి

# నేత్రదానం

### దాత కుటుంబసభ్యులకు ప్రశంసాపత్రం అందజేత

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్ ప్రాంతంలోగల దాత్రికలత గతనెల 26న పరమపదించారు. మృతురాలి భర్త మురళీకృష్ణ, కుమారుడు శ్రావణ్ సిద్ధార్థ్, కూతురు ఆకాంక్ష, తండ్రి రానేరు తిరుపతయ్య, చెల్లి పంచిమర్తి పద్మగౌరీ మరియు కుటుంబ సభ్యులు కలిసి లత అంతిమ సంస్కారాలకు ముందు ఖమ్మం నేత్రనిధికి లత నేత్రాలను దానం చేశారు... కాగా గురువారం ఖమ్మం నెత్రనిధి ఆధ్వర్యంలో, వారి కుటుంబ సభ్యులకు, భక్త కన్నప్ప పేరుతో ఖమ్మం నెత్రనిధి ప్రశంసాపత్రం మరియు, జ్ఞాపికను నేత్రనిధి సభ్యులు శ్రీ వెల్లంకి వెంకటేశ్వరరావు అందజేసారు. ఈనేత్రదానానికి, ప్రోత్సహించి, సహకరించిన కుటుంబ సభ్యులకు, నేత్ర నిధి కార్యదర్శి రాయపూడి అనంత పద్మనాభం, ఖమ్మం ఐ బ్యాంక్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. చనిపోయిన వారి నేత్రాలను దానం చేస్తే, కార్నియా అంధత్వంతో బాధపడుతున్న ఇద్దరి అంధులకు చూపు రావడం జరుగుతుందని వివరి%శీ%చారు. అదేవిధంగా, ఖమ్మం పట్టణంలో మరణించిన ఇతర ప్రాంతాల వారు నేత్రదానం చేసినట్లైతే, అట్టి భౌతిక కాయాన్ని వారి స్వస్థలానికి తరలించే నిమిత్తం ఉచిత వ్యాన్ సదుపాయం కల్పించడం జరుగుతుందని, . మనిషి చనిపోయిన 8 గంటల లోపుగా కంటి పైపొరను తీసినచో ఆ నేత్రాలు ఇతరులకు కంటి చూపును ప్రసాదిస్తాయని చెప్పారు. చనిపోయిన వెంటనే నేత్రనిధి ఫోన్ నెంబర్ 9397191919కి సమాచారం అందించినచో, ఇంటికే వచ్చి కుటుంబ సబ్యుల అంగీకారంతో నేత్రాల పై పొరలను (కార్నియా) తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరు నేత్రదానాన్ని తమ కుటుంబ సాంప్రదాయంగా మర్చుకోవాలని సూచించారు.

### తెలుగు వెలుగు సాహితీవేదిక

## అధ్యక్షుడిగా ఐలయ్య



**ఖమ్మం రూరల్: కెరటం న్యూస్:** ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలుగు వెలు గు సాహితీవేదిక స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడిగా పంజాల ఐలయ్య ను నియమించినట్లు వేదిక వ్యవస్థాపక చైర్మన్ రాజ్ కుమార్, జాతీయ అధ్యక్షుడు డా.మోహన్ రావు గురువారం ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. ఉమ్మడి జిల్లాలో తన వంతు సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తానని ఆయన వివరించారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన

**చింతకాని, కెరటం న్యూస్ :** సీఎల్పీ నాయకులు, మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మంజూరైన సిడిపి నిధులతో నేరడ గ్రామంలోని బీసీ కాలనీలో గురువారం సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న గ్రామ సర్పంచ్ గొర్రెముచ్చు ఈశ్వరమ్మ, ఎంపీటీసి కొల్లి యామిని.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు షేక్ అఫ్జల్ ,కొల్లి వెంకయ్య , చెవుల తిరుపతిరావు, షేక్ సుభాని,పులిపాటి లక్ష్మీపతి , వనం చిన్నప్ప, సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి కిలారు కిరణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.





## తాజ్‌మహల్‌ను సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు

**ఖమ్మం, కెరటం న్యూస్**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఆగ్రా పట్టణంలో తాజ్ మహల్ ను సందర్శించిన మధిర నియోజకవర్గ పరిధిలోని ముదిగొండ, చింతకాని, బోనకల్, మధిర రూరల్, మధిర అర్బన్,ఎర్రుపాలెం బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు, వాచేపల్లి లక్ష్మారెడ్డి, పెంట్యాల పుల్లయ్య, చేబ్రోలు మల్లికార్జున రావ్,రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, పంబి సాంబశివరావు, ముదిగొండ జడ్పీటిసి సభ్యురాలు పసుపులేటి దుర్గా,చింతకాని జడ్పీటిసి సభ్యులు పర్చగాని తిరుపతి కిషోర్ తదితరులు ఉన్నారు.

## టీపీసీసీ ఆధ్వర్యంలో బూత్ కమిటీల నిర్వహణపై అవగాహన కార్యక్రమం

**హైదరాబాదు బ్యూరో, కెరటం న్యూస్:** హైదరాబాద్ గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు, ఎల్ డీ ఎం కో ఆర్డినేటర్ లకు బూత్ కమిటీల నిర్వహణ ట్రెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఏఐసీసీ, ఎల్ డి ఎం సీఓ ఆర్డినేటర్ మాజీ ఐఏఎస్ కొప్పుల రాజు, మాజీ ఐపీఎస్ సెంథిల్, ఏఐసీసీ సెక్రటరీ పీసీ విష్ణునాధ్ హాజరై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు మరియు జిల్లా లోని ఎల్ డీ ఎం కో ఆర్డినేటర్ లకు బూత్ కమిటీల నిర్వహణ పై దిశా నిర్దేశం చేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. వీరితో పాటు మధిర, వైరా,సత్తుపల్లి, ఎల్ డీ ఎం కో ఆర్డినేటర్ లు వడ్డే నారాయణరావు,మద్దినేని రమేష్,బెల్లం శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## చింతకాని మండలంలో కమల్ రాజు పర్యటన

**చింతకాని, కెరటం న్యూస్**

చింతకాని మండలం లచ్చగూడెంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మంజూరీ చేసిన ప్రతి గ్రామపంచాయితీ 10లక్షలు నిధులు మంజూరు చేసిన దానిలో భాగంగా ఈ రోజు లచ్చగుడెం గ్రామం లో 10లక్షల అంచనగల సీసీ రోడ్లకు స్థానిక సర్పంచ్ గురజాల జాన్సి,హనుమంతరావు మండల,స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం అమర్లపుడి కృష్ణ గారి కుమార్తె ఓణీలు అలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.



## సమస్యలు పరిష్కరించాలంటూ

# జీపీ కార్మికుల ధర్నా

- రిలే నిరవధిక సమ్మె ప్రారంభం
- జిపి కార్మికుల న్యాయమైన కోరికలను తక్షణమే పరిష్కరించాలి
- సిఐటియు జిల్లా నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు డిమాండ్ ..



**నేలకొండపల్లి:** గ్రామపంచాయతీ కార్మికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిపి వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తమ సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సమస్యలతో కూడిన ప్లకార్డులు చేతబట్టి పెద్దపెట్టున నినాదాలు చేశారు. అనంతరం అక్కడి నుండి భారీ ప్రదర్శనగా బయలుదేరి స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ లో రిలే నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వర రావు సమ్మె శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ సంఘీభావం, మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం, అభివృద్ధి, ఇతర అనేక కార్యక్రమాలలో కీలక భూమిక పోషిస్తూ తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపుతో నిత్యం ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. నిద్ర లేచింది మొదలు పారిశుధ్యం, మంచినీటి సరఫరా, మొక్కల పెంపకం, వీధిలైట్ల ఏర్పాటు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ, ఇతర అనేక కార్యక్రమాలలో అలుపెరుగని శ్రమతో వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు. ఇలా అనేక ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యవసర ధరల నేపథ్యంలో ప్రభుత్వం ఇస్తున్న అరకొర వేతనాలు ఏ మూలకు సరిపోక నిత్యం అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యల పట్ల స్పందించాలని డిమాండ్ చేశారు. అనేక ఏళ్లుగా గ్రామ పంచాయతీలకే అంకితమై పనిచేస్తున్న జిపి కార్మికుల జీవితాలను మార్చేందుకు వెంటనే వారిని పర్మినెంట్ చేయాలని, 11వ పిఆర్సి ప్రకారం కనీస వేతనం 15,600 రూపాయలు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా, గ్రాడ్యుటీ, గుర్తింపు కార్డులు వంటి సౌకర్యాలు కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే బాధిత కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు లక్కం రామారావు, ఉపాధ్యక్షులు ములుగు వెంకటేశ్వర్లు, సెక్రటరీ పొట్టపింజర బాబు, కోశాధికారి వాసిపల్లి అనిత, ప్రధాన కార్యదర్శి జార్జ్, ప్రచార కార్యదర్శి ఎస్కే మస్తాన్, సభ్యులు సుధాకర్, కే వీరబాబు, వంగూరి నాగరాజు, బచ్చలకూరి ఉపేందర్, వెంకటేశ్వర్లు, చిలకల వీరభద్రం, నూకల శ్రీకాంత్, ఎస్.కె ఉస్మాన్, గురుస్వామి, తోళ్ళ వీరబాబు తదితరులు పాల్గొన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో ఐఎఫ్టియు నాయకులు పగిడికత్తుల రామదాసు, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, నేలకొండపల్లి ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ నాయకులు రామసహాయం మాధవిరెడ్డి, ఈఉరి శ్రీనివాసరెడ్డి, మంగాపురం గ్రామ సర్పంచ్ భూక్య సుధాకర్ ఉన్నారు.



## పాఠశాల విద్యార్థులకు

# కందాల ఫౌండేషన్ ఔదార్యం

**నేలకొండపల్లి:** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరికీ స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి దంపతులు కందాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజన ప్లేట్లు గ్లాసులను ఉచితంగా అందించేందుకు శ్రీకారం చుట్టారు. గత కొద్ది రోజులుగా ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సతీమణి కందాల విజయమ్మ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి ప్రతి విద్యార్థికి తానే స్వయంగా భోజనం ప్లేట్లు గ్లాసులను అందజేస్తున్నారు. గురువారం మండలంలోని మంగాపురంతండా, నాచేపల్లి, కొత్తకొత్తూరు, తిరుమలాపురంతండా, పైనంపల్లి, రామచంద్రపురం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలోని విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లు గ్లాసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కందాల ఫౌండేషన్ ద్వారా ప్రతి విద్యార్థికి ఏదో ఒక రూపంలో సహకరించాలనే సదుద్దేశంతో భోజన ప్లేట్లు గ్లాసులు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పాలేరు నియోజకవర్గంలో పాటు జిల్లా వ్యాప్తంగా కందాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో విస్తృతమైన సేవా కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. పేదవారికి సేవ చేయడంలో ఉండే సంతృప్తి, ఆనందం వెలకట్టలేనివన్నారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, పైనంపల్లి సొసైటీ చైర్మన్ డిసిఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, సర్పంచులు భూక్య సుధాకర్, ముందడి రాజేష్, కొంద్రు విజయలక్ష్మి, నంబూరి సత్యనారాయణ, వజ్జా శ్రీనివాసరావు, మాదాసి ఆదామ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు బ్యాగులు, బుక్స్ వితరణ

- అభినందించిన తోట ధర్మారావు, సర్పంచ్, స్కూలు ఉపాధ్యాయులు

**ముదిగొండ, కెరటం న్యూస్**

మండల పరిధిలోని సువర్ణాపురం గ్రామంలోని ప్రైమరీ పాఠశాలలో గురువారం శ్రీ చెరుకూరి జనార్ధన్ రావు తన సొంత నిధులతో బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు, సువర్ణపురం గ్రామ ఉపసర్పంచ్ తోట ధర్మారావు , మరియు సర్పంచ్ గారు, స్కూల్ ఉపాధ్యాయులు, అధ్వర్యంలో విద్యార్దులకు బ్యాగులు, నోటు పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్లు, క్రీడలకు సంబంధించిన పరికరాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని టాప్ విద్యార్థులకు దాతలు చెరుకూరి జనార్దన్ గారి చేతుల మీదుగా విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్, పెన్నులు, అందజేశారు. ఈ సంద ర్భంగా ఈ కార్యక్రమానికి తోట ధర్మారావు మాట్లాడుతూ సువర్ణాపురం గ్రామంలో విద్యార్థులకు బ్యాగులు, పెన్నులు పంపిణీ చేసిన చెరుకూరి జనార్ధరావును అభినందించారు. తమ గ్రామంలో విద్యార్థులను గుర్తుపెట్టుకుని మరి తన వంతు సహాయంగా విద్యార్థులకు వితరణ చేయటం గొప్ప విషయమన్నారు. తద్వారా పలువురు ఆదర్శంగా నిలిచారన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలకు గానీ విద్యార్థులగానీ ఎటువంటి ఇబ్బంది ఉన్న తమ దృష్టికి తీసుకురావని కోరారు. తమ పరిదిలో ఉన్న ఎటువంటి సమస్యలనైనా పరిష్కరించేందుకు బాధ్యతగా ఉంటమన్నారు. తమకు విద్యార్థుల భవిష్యత్తు ఏ ముఖ్యమన్నా రు. అలాగే దాత జనార్ధన్ గారు మాట్లాడు తూ స్కూల్కి ఏం చేయడానికైనా నేను సిద్ధ మే, మీరు మంచిగా చదువుకొని పైకి రావాల నేదే నా ఆశయం అని ఆయన విద్యార్థులతో అన్నారు. ఈ కార్యక్రమంలో సువర్ణపురం సర్పంచ్ కొట్టె అపర్ణ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్. నాజార్, సువర్ణాపురం ప్రధానోపా ధ్యాయులు రవికుమార్, ఉపాధ్యాయులు వెంకటే శ్వర్లు, నాయకులు అమరబోయిన వీరబాబు, కొట్టే ఉపేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఫలించిన ఎంపీ నామ కృషి

- మధిరలో పద్మావతి, లింక్ ఎక్స్ ప్రెస్ రైళ్లకు హాల్ట్
- నామకు కృతజ్ఞతలు

**ఖమ్మం, జూలై 06:** ఎట్టకేలకు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అవిరళ కృషి ఫలించింది. పద్మావతి, లింక్ ఎక్స్ ప్రెస్ ( ఎగువ ) రైళ్లను మధిర రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేస్తున్నట్లు రైల్వే ఉన్నతాధికారుల నుంచి నామ నాగేశ్వరరావుకు తాజాగా సమాధానం అందింది. మధిర దాని చుట్టు పక్కల గ్రామాలకు చెందిన



ప్రజలు , వ్యాపారులు, ఇతర ప్రముఖులు మధిర లో పద్మావతి, లింక్ ఎక్స్ ప్రెస్ (, ఎగువ ) రైళ్లను ఆపాలని చేసిన విజ్ఞప్తి మేరకు ఎంపీ నామ ఈ విషయమై గతంలో పలు మార్లు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కు లేఖలు రాయడం తో పాటు రైల్వే మంత్రిని స్వయంగా కలసి మాట్లాడి, చేసిన వినతి ఫలించింది. దీంతో ఈ నెల 5వ తేదీ నుంచి ఈ రెండు ఎక్స్ ప్రెస్ రైళ్లను మధిరలో కండీషల్ గా 6 నెలలపాటు నిలుపుదల చేస్తున్నారు. మధిరలో ఆ రెండు ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆగకపోవడం వల్ల మధిర, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను నామ స్వయంగా కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసికెళ్లడం జరిగింది. ఎట్టకేలకు తన ప్రయత్నం సత్ ఫలితాన్ని ఇవ్వడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. ప్రజలంతా ఈ సౌకర్యాన్ని విరివిగా ఉపయోగించుకోవాలని ఎంపీ నామ కోరారు. రైల్వే అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆ రెండు రైళ్లు మధిర లో ఆగేలా కృషి చేసినందుకు మధిర ప్రాంత ప్రజలు నామ నాగేశ్వరరావు కు ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలియజేశారు.